76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
ఏపీలో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద వైద్యులు,
సంతానరాహిత్య సమస్యలకు
సంప్రదించండి
ph : 90329 90138, 93939 90138
email :dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Visakhapatnam

రాజధాని వార్తలు

Voice of Voiceless

అమరావతి సంపుటి : 4 సంచిక 7, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 5 - ఆదివారం 11 నవంబర్, 2018

వివరాలు2లో...

వెలుగు జిలుగుల దీపావళి

వివరాలు3లో...

హిజాబ్ అడ్డుకాదు!

వివరాలు4లో...

పెద్ద నోట్ల రద్దు చేదు జ్ఞాపకం..

వివరాలు4లో...

పూరి 'స్టైన్ గన్'!

రైళ్ల ప్రయాణీకులకు శుభవార్త

దీపావళి రైలు టికెట్లలో భారీ రాయితీలు

బెంగళూరు: దేశంలో అతివేగంగా తన కార్యకలాపాలను విస్తరించుకుంటున్న ట్రావెల్ మార్కెట్‌ప్లేస్ సంస్థ రైల్ యాత్రి పేరిట దీపావళి పండగ వేళ రైల్వే ప్రయాణికులకు టికెట్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది. రైల్ యాత్రి ముఖ్యకార్య నిర్వహణాధికారి మనీష్ రతి ఈ మేరకు నగరంలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైలు టికెట్లపై గరిష్టంగా రూ.375 వరకు రాయితీని ఇస్తామని ఈ ఆఫర్ నవంబరు 30 వరకు అమల్లో ఉంటుందని అన్నారు.రైల్ యాత్రి ద్వారా బుక్ చేసుకునే వారికి మాత్రమే ఈ రాయితీలు వర్తిస్తాయన్నారు. నవంబరు 30 వరకు ఈ ఆఫర్ అమల్లో ఉంటుందని 2019 మార్చి 31 వరకు ఈ పథకం ద్వారా టికెట్లను ముందస్తుగా రిజర్వు చేసుకోవచ్చునని తెలిపారు. రైల్ యాత్రి యాప్, రైల్ యాత్రి డాట్‌ఇన్ వెబ్‌సైట్‌లలో ఈ డిస్కౌంట్లకు సంబంధించి మరిన్ని వివరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

ప్రత్యేక రైళ్లు..

దీపావళి పండుగ రద్దీని తట్టుకునేందుకు నైరుతి రైల్వే యశ్వంతపురం-బెళగావిల మధ్య తత్కాల్ ప్రత్యేక రైలును నడపనుంది. నవంబరు 6 మంగళవారం రాత్రి 11-45కు బయల్దేరి వెళ్లే ఈ రైలు మరుసటి రోజు ఉదయం 11-05 గంటలకు బెళగావికి చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో బెళగావిలో నవంబరు 11న ఆదివారం సాయంత్రం 5-30కు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు యశ్వంతపురం చేరుకుంటుంది.

ఈ రైలు తుమ్‌కూరు, అరసికెరె, బీరూరు, దావణగెరె, దావణగెరె, హరిహర, హావేరి హుబ్బళి, ధార్వాడ్, లోండా, ఖానాపూర్‌లలో ఆగుతుందని రైల్వే శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. కాగా కాచిగూడ- కృష్ణరాజపురంల మధ్య నడుస్తున్న వీక్లీ ప్రత్యేక రైలు సేవలను నవంబరు 4 నుంచి 24 వరకు కొనసాగించాలని రైల్వే శాఖ తీర్మానించింది. ఈ రైలు కాచిగూడలో ప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు కృష్ణరాజపురం చేరు కుంటుంది. తిరుగు ప్రయా ణంలో కృష్ణరాజపురంలో ప్రతి సోమవారం మధ్యాహ్నం 1-25కు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6-55కు కాచిగూడ చేరుకుంటుంది.

ఆక్రమణల చెరలో

మంగళగిరి మహా పట్టణం

రాజధాని వార్తలు, మంగళగిరి : శతాబ్దాల చరిత్ర ఉన్న మంగళగిరి పట్టణానికి మంచి రోజులు కనుచూపు మేరలో కనబడటం లేదు. పట్టణంలో జనాభా పెరుగుతోంది. వాహనాల సంఖ్య పెరుగుతోంది. రోడ్లు మాత్రం ఆ మేరకు విశాలంగా మారడం లేదు. ఈ పట్టణం మునిసిపాలిటీగా రూపాంతరం చెంది నాలుగు దశాబ్దాలు అయినా రోడ్లు, డ్రైన్లు నాలుగు దశాబ్దాల నుండి అలాగే ఉన్నాయి. మురుగునీటి పారుదల సమస్య అంతులేని కథగా సాగిపోతోంది. పదిహేనేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జేఎన్ఎన్యూఆర్ఎం నిధులు నిరుపయోగంగా మారిపోయాయి. కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని కూడా వార్తలు అందుతున్నాయి. రాష్ట్ర విభజనకు ముందు ఈ పట్టణాన్ని పట్టించుకున్న వాళ్లే లేరు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఈ విషయంలో దొందు దొందే అనిపించుకున్నాయి. సిసి రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ వాటికి తగిన కాలువల నిర్మాణాలు జరగడం లేదు. దీంతో ప్రతి ప్రతి వీధిలోనూ కావాల్సినంత మురుగు నిల్వ ఉంటుంది. వర్షాకాలంలో ఈ మురుగు అంతా రోడ్లమీద కే చేరుతోంది. తక్కిన రోజుల్లో ఈ కాలవలు దోమలకు నిలయాలుగా మారిపోతున్నాయి. సమర్థవంతమైన ఇంజినీరింగ్ పనులు ఇక్కడ కనపడవు. రోడ్లు మొక్కుబడిగా వేస్తుంటారు. పట్టణంలోని మురుగునీరు ఎక్కడికి చేరాలో తెలియక వీధుల లోనే ఆగిపోతుంది. మరో ప్రక్క కోట్లాది రూపాయల నిధులు మంచి నీళ్ల మాదిరిగా ఖర్చు జరుగుతుంటుంది. ఇక రోడ్ల విశాలత విషయానికొస్తే ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండిపోతుంది. ఏ వీధిలో చూసినా బడ్డీ దుకాణాలు లేదా జనం నిర్మించుకున్న మెట్లు, ర్యాంపులు దర్జాగా రోడ్లమీద కే

వచ్చేస్తుంటాయి. అదేమని అడిగే వారే ఉండరు. దీంతో ఒక ఆటో నడవాలన్నా కూడా సర్కస్ చేయాల్సిందే. గల్లీలలో ఇదే పరిస్థితి. ప్రధాన వీధులలోనూ ఇదే పరిస్థితి ఇక్కడ దర్శనమిస్తూ వుంటుంది. పట్టణానికి వెన్నెముక మాదిరిగా ఉన్న గౌతమ బుద్ధ రోడ్డు ఆక్రమణలతో నిండిపోయి దీనంగా దర్శనమిస్తుంది. ఈ ఇరుకు రోడ్డుపైనే బస్సులు, లారీలు, కార్లు, టూ వీలర్స్, ఆటోలు, ఆవులు, పాదాచారులు తిరగాల్సి ఉంటుంది. ఈ వింత పరిస్థితిని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, చైర్మన్లు, ఇతర అధికారులు చూస్తూనే ఉంటారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోరు. ఆక్రమణలు తొలగించాలంటే ఇక్కడి పాలకులకు చలి జ్వరం వస్తుంది. గౌతమ బుద్ధా రోడ్డు, మసీదు రోడ్డు, గోల్డ్ మార్కెట్ రోడ్డు, మీద్దెసెంటర్, చిన్న పంజా వీధి ఇంకా దాదాపు అన్ని రోడ్లు ఘోరమైన స్థితిలో మనకు కనిపిస్తాయి. అడ్డగోలుగా మున్సిపల్ స్థలాలను, బజార్లను ఆక్రమించు కుంటూ ఇక్కడి వ్యాపారులు, ప్రజలు సాగిపోతున్నపటికి అధికారుల చర్యలు కనపడవు. పద్మవ్యూహం లాంటి రోడ్లపై ట్రాఫిక్, నడవడం కత్తిమీద సామే. ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న సంబంధిత అధికారులలో చలనం ఉండదు. రాజధాని అయ్యాక ట్రాఫిక్ పరంగా ఇక్కడి ప్రజలకు నరకం కనబడుతోంది. అసెంబ్లీ జరిగే రోజులలో అయితే ఓ పది మంది పోలీసులు రోడ్లపై కనిపిస్తారు. తక్కిన రోజుల్లో వీరి దర్శనం దొరకదు. గౌతమ బుద్ధ రోడ్డు గాని తక్కిన రోడ్ల పై ఉన్న ఆక్రమణలను అన్నింటిని తొలగించి వేస్తే ఇప్పుడు ఉన్న రోడ్లకు డబల్ రోడ్లు నిర్మించే స్థలం ఉంది. కానీ ఎవరూపట్టించుకోరు. సీఎం ఇటుగా చాలా సార్లు, లోకేష్ ఎన్నోసార్లు వెళ్లారు. కానీ పట్టణ సుందరీకరణ పై నోరు మెదపరు. సంబంధిత మున్సిపల్ మంత్రి నారాయణ ఎన్నో సార్లు ఈ పట్టణం లో పర్యటించారు. ఆక్రమణల విషయంగానే, రోడ్ల విస్తరణ విషయంగా నీ ప్రస్తావించరు. మరో విచిత్రమైన విషయం ఏమంటే ఇక్కడి కౌన్సిల్ కూడా ఒక తీర్మానాన్ని ఆమోదించి మంత్రుల వద్దకు గాని సీఎం వద్దకు గాని వెళ్లే ప్రయత్నం ఇంత వరకు జరగలేదు. నిత్యం రాజకీయాలు మినహా అభివృద్ధి అనే ఆలోచన వీరి బుర్రలోకి రాకపోవడం శోచనీయం. నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయాయి ఇక మిగిలిన ఆరు నెలల్లో సాధించేందుకు ఏముంది గనక.....?

ఈ పరిస్థితులకు రాజకీయాలే కారణం ఏమో అని కొన్నిసార్లు అనిపిస్తూ ఉంటుంది ఎందుకంటే ఎక్కడో తుళ్లూరు పొలాలలో రోడ్లు వేసేవారు రాజధానికి ముఖద్వారంగా ఉన్న మంగళగిరి సంగతిని పట్టించుకోకపోవడం ఏమిటి ఇక్కడ ఎమ్మెల్యేగా వైసీపీకి చెందిన ఆర్కే గెలవడం బహుశా సీఎంకు ఇతర మంత్రులకు కంటగింపుగా ఉండి ఉండవచ్చు ఆ కోపంతోనే ఇక్కడి ప్రజలను ఇలా ఇరకాటంలో పెడుతున్నారేమో అనిపించకమానదు మరి 12 ఓట్ల తేడాతో ఓడిపోయిన టిడిపి అభ్యర్థి గంజి చిరంజీవి ఇక్కడ మున్సిపల్ చైర్మన్ గా కూడా ఉన్నారు మరి ఈ పార్టీకి ఓట్లు వేసిన జనం సంగతి ఏమిటి? మునిసిపాలిటీగా తెలుగుదేశమే ఇక్కడ రాజ్యమేలుతోంది కానీ ఆ ప్లస్ పాయింట్ ను కూడా పాలకులు లెక్క చేయడం లేదు ఈ పట్టణాన్ని సుందరం గా మారిస్తే

- మిగతా 2 లో

తాగునీరు అందిచడమే లక్ష్యం

రాజధాని వార్తలు, అమరావతి : ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సురక్షిత తాగునీరు అట్టడుగు స్థాయి వరకు చేరేలాగా వ్యవస్థను పటిష్టం చేయాలని, ఇందు కోసం అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీఠ పేర్కొన్నారు. విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రణాళిక, పంచాయతీరాజ్, మున్సిపల్, హార్టికల్చర్, సెరీకల్చర్, ఆర్టీజీ, సెర్ప్, పశుసంవర్ధకశాఖ, సంక్షేమ శాఖ, నైపుణ్యాభివృద్ధి, సిఆర్‌డిఎ తదితర శాఖల ముఖ్య కార్యదర్శులతో, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీఠ మాట్లాడుతూ 2018-19 సంబంధించిన అన్ని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి లబ్దిదారులకు ప్రయోజనాలు చేకూర్చాలని సూచించారు. రాబోయే 6 నెలల్లో అత్యధిక ప్రాధాన్యతతో కూడి చేసే పనులు, చేయబోయే కార్యాచరణ ప్రణాళికలతో ఒక నిర్దిష్టమైన నివేదికను రూపొందించాలన్నారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయా శాఖల ద్వారా క్షేత్రస్థాయి ఫలితాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం కేటాయించిన నిధులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

రాజధాని వార్తలు, విజయవాడ : జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భముగా ఆయుర్వేద రన్ నిర్వహిస్తున్నామని డా.నోరి రామశాస్త్రి తెలిపారు. ఈ నెల 5న ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాల నుండి మధురానగర్ బ్రిడ్జి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ రన్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమములో పి.ఏ.శోభ కమిషనర్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్, రీజినల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ విజయవాడ అడిషనల్ డైరెక్టర్ డా.బాబు, నగర పోలీస్ కమిషనర్, నగర పాలక సంస్థ కమీషనర్ గారు, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రధానాచార్యలు, సిబ్బంది, ప్రభ్వు ఆయుర్వేద వైద్యశాల సూపరింటెండెంట్, వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు, ప్రజలు పాల్గొంటారన్నారు. అనంతరం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం "గాయత్రీ ఫంక్షన్ హాల్", కేదారేశ్వరపేట నందు నిర్వహిస్తామని, నిపుణులైన ఆయుర్వేద వైద్యులు రోగులను పరీక్షించి ఆయుర్వేదిక్ మ్యానుఫాక్చరర్స్ అసోసియేషన్ సౌజన్యముతో ఉచితంగా మందులను పంపిణీ చేస్తారన్నారు. మధ్యాహ్నం డా. నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల నందు "ప్రజారోగ్యం కొరకు ఆయుర్వేదం" అను అంశంపై డా. ఏం. గురు మూర్తి గారు విశ్రాంత అడిషనల్ డైరెక్టర్, ఆయుర్వేద, తెలంగాణ గారిచే అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు.

కృషి, పట్టుదలతో విజయ తథ్యం

- పరిశోధనా రంగంలో ప్రోత్సాహకాలు మెండు
- ఎస్ఆర్ఎం నుంచి పురస్కార గ్రహీతలు రావాలి
- శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరత్నం

రాజధాని వార్తలు, అమరావతి : ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే కృషి, పట్టుదల ఎంతో అవసరమనీ, అకుంఠిత దీక్షతో శ్రమిస్తే అన్నింటా విజయం తథ్యమని శాంతిస్వరూప్ భట్నాగర్ పురస్కార గ్రహీత, భారత భూవాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ మాదినేని వెంకటరత్నం అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరిగిన శాస్త్రవేత్తలు, పరిశోధనా ప్రముఖుల తొలి సమావేశంలో డాక్టర్ మాదినేని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత భూ ఉపరితలం, వాతావరణంలో తరచూ వస్తోన్న మార్పులు, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కారాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దక్షిణ భారత దేశంలోని సముద్ర తీరం వెంబడి మారుతున్న వాతావరణం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాకపోకలపై డాక్టర్ వెంకటరత్నం సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేషమైన పరిశోధనాలు నిర్వహించే యువ శాస్త్రవేత్తలకు ఏటా శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారాలను ప్రకటిస్తుందన్నారు. 2018 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ నుంచి తానొక్కడినే

డాక్టర్ మాదినేని వెంకటరత్నంను సత్కరిస్తోన్న వీసీ, ప్రో వీసీలు డాక్టర్ జంషెడ్ భరూచా, డాక్టర్ నారాయణరావులు

పురస్కారానికి ఎంపిక కావడం తన బాధ్యతను మరింత పెంచినట్లయ్యిందన్నారు. పరిశోధనా రంగంలో విశేషంగా కృషి చేయడం తన ముందున్న లక్ష్యమని డాక్టర్ వెంకటరత్నం పేర్కొన్నారు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషేడ్ భరూచా మాట్లాడుతూ, తమ యూనివర్సిటీలో పరిశోధనలకు పెద్ద పీట వేస్తున్నామనీ, వివిధ అంశాల్లో విస్తృత పరిశోధనలు జరిపే యువ శాస్త్రవేత్తలు, పరిశోధక విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరత్నంకు వీసీ భరూచా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. నారాయణరావు మాట్లాడుతూ, డిసెంబరు 1వ తేదీన చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో డీఆర్‌డీవో సెంటర్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఏడాది కాలంలో అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎంతో అభివృద్ధిని సాధించడం విశేషమన్నారు. 2019 సంవత్సరం ముగిసేలోగా హైడ్రోజన్ రైలు రూపకల్పన ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే డిసెంబరులోగా భారత వాతావరణ శాఖకు సంబంధించిన ఏపీ సెంటర్‌ను ఎస్ఆర్ఎంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు భట్నాగర్ పురస్కారంపై మరోసారి ప్రకటన చేశారు. ఎస్ఆర్.ఎం యూనివర్సిటీకి చెందిన ఎవరైనా ప్రొఫెసర్లు రానున్న రోజుల్లో శాంతిస్వరూప్ భట్నాగర్ పురస్కారానికి ఎంపికైతే ఎస్ఆర్ఎం యాజమాన్యం తరపున రూ.1కోటి నగదును పారితోషికంగా అందజేయడం జరుగుతుందని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషెడ్ భరూచా, ప్రో వీవీ డాక్టర్ నారాయణరావులు పురస్కార గ్రహీత డాక్టర్ మాదినేని వెంకటరత్నంను సత్కరించారు. దుశ్శాలువా కప్పి, జ్ఞాపికను ప్రదానం చేశారు. డాక్టర్ వెంకటరత్నం కృషిని వివరిస్తూ తయారు చేసిన ప్రత్యేక సన్మాన పత్రాన్ని ప్రో వీసీ నారాయణరావు స్వయంగా చదివి డాక్టర్ మాదినేనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫ్యాకల్టీలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

కుంగిన పోలవరం సర్వీస్ రోడ్డు

పశ్చిమగోదావరి పోలవరం సర్వీస్ రోడ్డు కుంగిపోయింది. దీంతో ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్డు కుంగి పోవడం తో భారీగా రోడ్లు పైకి లేచి పోయి బీటలు వారింది దీంతో ప్రాజెక్ట్ ప్రాంతంలో ఉన్న లారీ డ్రైవర్లు భూకంపంగా భావించి లారీలు వదిలి పోయే పారిపోయే పరిస్థితి ఏర్పడింది.. ఈ విషయం పోలవరం ప్రాజెక్ట్ ఇంజినీర్లకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకుని కుంగిపోవడం కారణాలపై ఆరా తీస్తున్నారు

లయన్ డా॥ ఆరిగిపూడి విజయకుమార్

అలపాటి ప్రజ్ఞ నృత్య బృందం

విశిష్ట సేవా రత్న, కళాబంధు, సేవా సార్వభౌమ లయన్ డా॥ ఆరిగపూడి విజయ కుమార్ గారి 68వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను సన్మానించారు.

గాయకురాలు కళ్యాణి

సన్మాన గ్రహీత శ్రీ ముసునూరి సూర్యనారాయణ మూర్తి

దీపావళి శుభాకాంక్షలు
ఎ.సుబ్బరాజు, అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
(రిజిస్టర్ నెం.AMC/KNA/DCO/2016/122,
ఫోన్ : 0866-2452129,
email : housing.emp@gmail.com
డోర్ నెం.54-16-3/3, ప్లాట్ నెం.48,
రోడ్డు నెం.3, లయోలా గార్డెన్స్,లయోలా కాలేజి ఎదురు.
విజయవాడ- 520 008. కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

రాజధాని వార్తలు కథనం

దళితులకు కనువిప్పు

భారతదేశంలో ఆదిమ సమాజం నుంచి ఆధిపత్యకులాలు నిమ్న, బలహీన వర్గాలను తమ ప్రాపకం కోసం వినియోగించుకుంటున్నాయి. రెండు ఆగ్రవర్గాల మధ్య ఆధిపత్యం పోరాటం మొదలైతే ఇరు వర్గాల నుంచి ప్రాణాలు కోల్పోయేది మాత్రం అణగారిన వర్గాలే.. పెత్తందారీ సమాజంలో వారికి అనుగుణంగా నడుచుకోవడానికి ధనసామ్యులంతా దళితులను ఉపయోగించుకుంటూ వారిని నేరాలకు పాల్పడేలా ప్రోత్సహిస్తూ, తమ చేతికి మట్టి అంటకుండా తప్పించుకుంటున్నారు. అవిద్య, అజ్ఞానం, పేదరికం కారణంగా చాలా సులువుగా అణగారిన వర్గాలు అగ్రవర్ణాల విచ్చులకత్తుల బోనులో చిక్కుకుంటున్నాయి. ఎన్టీఆర్‌పై సానుభూతి కలిగేలా అప్పట్లో మల్లెల బాబ్జీని ఆయపైకి ఉసిగొల్పారు. ఆపై బాబ్జీ జైలుపాలై కుటుంబం ఛిన్నాబిన్నమై, సమాజంలో హంతకుడిగా పేరుపడి సాధారణ కూలీగా కూడా అవకాశాలు కోల్పోయి, విజయవాడ లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. అతనికి రూ. 3 లక్షలు ఇస్తామని నేరానికి ప్రోత్సహించి, ఆపై రూ. 30 వేలు ముట్టచెప్పి మోసం చేసిన వారు మాత్రం రాజకీయంగా నిచ్చెన మెట్లు ఎక్కినప్పటికీ బాబ్జీ మాత్రం అర్థాంతరంగా తనువు చాలించాల్సి వచ్చింది.. భారతీయ చట్టాలు ఏం చెబుతున్నాయంటే.. నేరం చేసినవాడికంటే నేరానికి ప్రోత్సహించేవారికే ఎక్కువ శిక్ష పడాలని చెబుతున్నాయి. అయితే దళితుల దారిద్ర్యం, ఆధిపత్యకులాల అధికారంతో నేరానికి పాల్పడేటట్లు చేసిన ఏ ఒక్కరికీ శిక్ష ఖరారు కావడంలేదు.. ఇప్పటికీ సుప్రీంకోర్టు ఉరిశిక్షలు ఖరారు చేసిన వారిని చూస్తే.. ఇదే విషయం తేటతెల్లం అవుతుంది. ఈ దేశంలో ఎన్నో హత్యలు, అత్యాచారాలకు పాల్పడ్డ బడాబాబులెవ్వరూ కోర్టు మెట్లెక్కిన పాపాన పోలేదు. ప్రతిపక్షనేత జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డ జనుపల్లి శ్రీనివాస్ వల్లే ఈ విషయం ప్రస్తుత ప్రస్తావనకు రావడమే కాకుండా, దేశంలోని హత్యారాజకీయాలను మరొకసారి గుర్తు చేసుకోవాల్సిన అగత్యం ఏర్పడింది.

డబ్బుయావ, ఆర్భాటాలు, విలాసాలకు మొగ్గు చూపడం వల్లే శ్రీనివాస్ ఈ పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు. ఇదే సయమంలో అతని బలహీనతలను, అతని అవసరాలను రాజకీయ వర్గాలు తమకు అనుగుణంగా మార్చుకున్నారు. నిజానికి ఈ హత్యతో సానుభూతి వచ్చి ప్రతిపక్షనేత వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తాడనే కోణం పూర్తిగా అసంబద్ధం. ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడితే అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనేక కత్తిపోట్లకు, హత్యాయత్నాలకు గురికావాల్సి ఉంటుంది. ఈ నీచ రాజకీయక్రీడలో శ్రీనివాస్‌ను ఒక పావుగా వాడుకున్నారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తికాదు. అయితే ఆధిపత్యకులాలు నిమ్నవర్గాలను ఉపయోగించుకునే వరకు ఒకలా.. ఆతర్వాత మరోలా ఉంటాయి. ఈ విషయం తెలియకే శ్రీనివాస్ ఆ ఉచ్చులో ఇరుక్కున్నాడు.. సమయం, సందర్భం తమకు అనుకూలంగా లేకపోతే అప్పటివరకు అనేక కబుర్లతో మభ్యపెట్టిన వారే ఒక్క ఉదుటన వదిలి వేస్తారు. అందుకే నా చావుతో రాజకీయం చేయాలనుకుంటున్నారని శ్రీనివాస్ అరచి చెప్పాల్సి వచ్చింది. అంతకు ముందు మేమంతా ఉన్నాం.. నీకేం పర్వాలేదు.. అన్నీ మేం చూసుకుంటాయం అని అభయం ఇచ్చినవారంతా ఒక్కొక్కరుగా జారిపోయి నేరంలో ఇరికించి పోతే తల్లిదండ్రులు కుంటుంబం నానా అగచాట్లకు గురవ్వాల్సి ఉంటుంది. శ్రీనివాస్ కుంటుంబం కూడా ప్రస్తుతం ఇదే పరిస్థితులు ఎదుర్కొంటోంది.

దెందులూరులో కూడా ఇదే పరిస్థితి ..అక్కడి ఎమ్మెల్యే ఇదే వర్గాన్ని మచ్చిక చేసుకొని అధికారులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఏదైనా ఒక ఘటనకు పాల్పడినప్పుడు ఆర్థిక అసమానతల కారణంగా నిమ్నవర్గాలు తమకు ఏ మాత్రం వాటా లభిస్తుంది అని కాకుండా, ఆపూటకు గడుస్తుందా లేదా అనేది మాత్రమే చూసుకుంటాయి. అందువల్లే ఈ పేదాబిక్కీలను అడ్డుపెట్టుకొని రాజకీయ వర్గాలు, అండర్‌గ్రౌండ్ దాదాలు తమ పబ్బాలను గడుపుకుంటున్నారు. ఈ కేసుల్లో చట్టం తన చేతులు చాచి, పేదలను నేరాల నుంచి కాపాడటమే కాకుండా ఇటువంటి హత్యా, హింసా రాజకీయాల నుంచి ప్రజలను కాపాడాల్సిన అగత్యం ఉంది. బడుగు,బలహీనవర్గాలు శాశ్వత అభివృద్ధివైపు అడుగులేయాలికాని, తాత్కాలిక ప్రయోజనాల కోసం నేరాల్లో ఇరుక్కుని జీవితాన్ని నాశనం చేసుకోకూడదు. ఈ విషయంపై ఆయా సంఘాల నాయకులు తమతమ వారికి అవగాహన కల్పించి వారి జీవితాలను వెలుగు వైపుకు నడిపించాలి. ఇప్పటికైనా దళితులు తమ జీవితాలను నేరమయం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి. లేదంటే అర్ధాంతర చావులు తప్పవు... తస్మాత్ జాగ్రత్త..

వెలుగు జిలుగుల దీపావళి

భారతీయ సంస్కృతికి ప్రతిబింబం, చీకటిని పారతోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా దీపావళి పండుగను జరుపుకుంటారు.ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్థశి. దీన్ని నరక చతుర్థశిగా జరుపుకుంటారు.

దీపాలంకరణ మరియు లక్ష్మీ పూజ

దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్
దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళలంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుంచి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయి దువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులకు విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, భక్తుల సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

స్త్రీలు అభ్యంగన స్నానానంతరం కొత్త బట్టలు కట్టుకుని ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు తీర్చి గుమ్మాలకు పసుపు, కుంకుమలు రాసి మామిడాకు తోరణాలు కట్టి సాయంత్రం లక్ష్మీపూజకు సన్నాహాలు చేసుకొంటారు. రకరకాలైన రుచికరమైన భక్ష్యభోగ్యాలతో నైవేద్యానికి పిండివంటలు సిద్ధం చేయడం, మట్టి ప్రమిదలలో నువ్వుల నూనె పోసి పూజాగృహంలో, ఇంటి బయట దీప తోరణాలు అమర్చడంతో ఆ రోజంతా ఎక్కడలేని హడావుడి, ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాంటాయి.

సత్యం-శివం-సుందరం

ఈ ఏడాది రెండు గంటలపాటు రాత్రి 8నుంచి 10 గంటలవరకు మాత్రమే టపాసులు కాల్చాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు వృద్ధులు, గర్భిణిలు, పిల్లలు, పెంపుడు జంతువులకు ఇబ్బంది కలగకుండా పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవడం మనందరి బాధ్యత...

పంచభూతాలలో ప్రధానమైనది అగ్ని. ఈ అగ్ని ప్రాణికోటి మనుగడకు ఉపకరించే తేజస్సును, ఆహారాన్ని ఐహికంగాను, విజ్ఞాన ధర్మగరిమను ఆధ్యాత్మికంగాను ప్రసాదిస్తుంది. ఈ దీపాల వెలిగింపు ద్వారా మూడు రంగులు ప్రధానంగా మనకు గోచరమవుతాయి. నీలము, పసుపు, తెలుపు- ఈ మూడు రంగులు మానవ మనుగడకు అవశ్యకమైన సత్వరజస్తమోగుణాల సమ్మేళనంగా పెద్దలు చెబుతుంటారు. ఈ మూడు రంగులను జగతిని పాలించే లక్ష్మి, సరస్వతి, దుర్గలుగా భావిస్తారు పౌరాణికులు. అంతేకాక సత్యం-శివం-సుందరం - అవి దీప ప్రజ్వలన ద్వారా త్రిజగన్మాతలను ఆరాధించినట్లును, మానవులకు విజ్ఞానం, వివేకం, వినయాలకు సంకేతమని భారతీయుల విశ్వాసం.సాయంత్రం ప్రదోష సమయంలో దీపాలు వెలిగించి, ముందుగా పిల్లలు దక్షిణ దిశగా నిలబడి దీపం వెలిగించడాన్ని ఉల్కాదానం అంటారు. తరువాత కాళ్ళ కడుక్కుని ఇంటిలోపలకు వచ్చి తీపి పదార్థం తింటారు. అటు తరువాత పూజాగృహంలో నువ్వులనూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కరించి కలశంపై లక్ష్మీదేవిని అవాహన చేసి విధివిధానంగా పూజిస్తారు.

- ఖాన్

రవాణా కార్యాలయం వద్ద పార్శిల్ కోసం వచ్చిన స్థానికులు

విజయవాడ ఆర్టీసీ బస్టాండ్‌లోని పార్శిల్‌అండ్ కొరియర్ రవాణా కార్యాలయంలో సిబ్బంది తమ విధులను చక్కగా నిర్వర్తిస్తున్నారని కాని కొందరికి రావల్సిన పర్శిల్ మిస్ అవుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

మళ్లీ 'ఓటుకు నోటు' కేసు

న్యూఢిల్లీ : ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీం కోర్టు తాజాగా దిమ్మదిరిగే షాకిచ్చింది. దేశవ్యాప్తంగా కలకలం రేపిన ఓటుకు నోటు కేసును 2019 ఫిబ్రవరిలో విచారణకు లిస్ట్ చేయాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకుముందు ఈ కేసు విచారణకు రాబోతుండడంతో టీడీపీ వర్గాల్లో కలవరం మొదలైంది. సరిగ్గా ఎన్నికలకు ముందు ఆ కేసు విచారణకు రానుండడంతో టీడీపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఓటుకు నోటు కేసు....దాదాపు మూడు సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కేసు. 2015 మే 30న అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి....50లక్షల డబ్బుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వైనం కలకలం రేపింది. ప్రజాస్వామ్యంలో రాజకీయ విలువలు ఎంత దిగజారాయో సాక్ష్యాధారాలతో సహా బట్టబయలైంది. ఇక ఇదే కేసులో ఏపీ సీఎం చంద్రబాబు ఫోన్ కాల్ బ్రీఫ్డ్ మీ వ్యవహారం....పెను దుమారం రేపింది. దేశరాజకీయాల్లో కలకలం రేపిన ఈ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణా రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారంనాడు ఆ పిటిషన్ కు సంబంధించిన సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును 2019 ఫిబ్రవరిలో విచారణకు లిస్ట్ చేయాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. రాజకీయ శత్రుత్వంతోనే రామకృష్ణా రెడ్డి పిటిషన్ వేశారని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ వినిపించిన వాదనను సుప్రీం పరిగణలోకి తీసుకోలేదు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం...పిటిషన్ ను టేకప్ చేసింది. అయితే ఫిబ్రవరి మార్చిలో ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు ఉంటాయని సిద్ధార్థ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలపై స్పందించిన జస్టిస్ మదన్ బీ లోకూర్.. ఆ విషయంలో తామేమీ చేయలేమని ఫిబ్రవరిలో విచారణ జరుగుతుం దని మరోసారి స్పష్టం చేశారు. ఈ తీర్పుతో చంద్రబాబు మరింత ఇరకాటంలో పడ్డట్లయి ంది. సరిగ్గా ఎన్నికలకు ముందు ఈ కేసువిచా రణకురావడం....టీడీపీని ఇరకాటంలో పడేసినట్లయింది.

జగన్‌తోనూ కలుస్తారేమో!: పవన్

రాజధాని వార్తలు, అమరావతి : కాంగ్రెస్, తెదేపా మైత్రి బంధంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫేస్‌బుక్ వేదికగా విమర్శలకు దిగారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీపై చంద్రబాబు చేసిన విమర్శల్ని పవన్ తన ఫేస్ బుక్ ఖాతాలో పోస్టు చేశారు. ఒకప్పుడు తిట్టుకున్న నేతలు ఇప్పుడు ఒకటవ్వడం అవకాశవాదం కాక మరేంటని ప్రశ్నించారు.

చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న విషయం మరిచి తెలుగు వారి ఆత్మగౌరవం తాకట్టు పెట్టారని ఘాటుగా విమర్శించారు. త్వరలో చంద్రబాబు జగన్‌తోనూ కలిసే అవకాశం లేకపోలేదని ఎద్దేవా చేశారు. అసంబద్ధంగా జరిగిన రాష్ట్ర విభజనకు కాంగ్రెస్, భాజపా రెండూ కారణమేనన్నారు. హైదరాబాద్ నుంచి మనల్ని గెంటేయడంలో ఆ రెండు పార్టీలది కీలకపాత్ర అని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనుభవజ్ఞులైన నాయకులు ఈ విషయంలో సిగ్గుపడాలన్నారు.



షార్ట్ ఫిలిం చిత్రీకరణలో వల్లంశెట్టి రాజాకు ప్రథమ బహుమతి

రాజధాని వార్తలు, తాడేపల్లి : షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణలో తాడేపల్లి మండలం పద్దేశ్వరం కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన వల్లంశెట్టి రాజా అశోక్ ప్రథమ బహుమతిని సాధించాడు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన రాజా అశోక్ కేఎల్ యు లో బీకాం చివరి సంవత్సరం చదువు తున్నాడు. తన చదువుతోపాటు షార్ట్ ఫిలిం చిత్రీకరణలో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రాజా అశోక్ కు బిగ్ బాస్ అమిత్ వారి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నాడు. షార్ట్ ఫిలిమ్ చిత్రీకరణలో ప్రథమ బహుమతి సాధించిన రాజా అశోక్ కు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.



ఇప్పుడర్థమైందా? సెల్ఫీల కోసం వచ్చినవాడిని వచ్చినట్లు మీ మామ ఎందుకు చితక్కొడుతున్నాడో?

ఆ పని మేం చేస్తాం

జడ్జిల నియామకంపై హైకోర్టులకు తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కింది స్థాయి కోర్టుల్లో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి రాష్ట్రాలు, హైకోర్టులు సత్వరమే చర్యలు చేపట్టకపోతే ఆ బాధ్యతను తానే తీసుకుంటానని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అంతేకాకుండా ప్రక్రియ మొత్తాన్ని కేంద్రీకరిస్తామని స్పష్టం చేసింది. జడ్జిల నియామక ప్రక్రియ నెమ్మదిగా జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం.. ఇందుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, హైకోర్టులను ధర్మాసనం ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం.. దేశవ్యాప్తంగా కిందిస్థాయి కోర్టుల్లో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించిన ప్రక్రియను గురువారం సమీక్షిస్తారని భావిస్తున్నాయి.

ఏపీ నిరుద్యోగులకు శుభవార్త

రాజధాని వార్తలు, అమరావతి : నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర పోలీసు శాఖలోని ఖాళీగా ఉన్న ఎస్సై పోస్టులను భర్తీ చేసేందుకు పచ్చ జెండా ఊపింది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 3,137 ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం నియించింది. ఎస్సైతో పాటు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కానిస్టేబుళ్లు, డిప్యూటీ జైలర్, వార్డర్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో slprb.ap.gov.in వెబ్‌సైట్‌లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. సివిల్, అగ్నిమాపక, ఏఆర్, జైళ్ల శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఎస్సై పోస్టులకు రాత పరీక్షను డిసెంబర్ 16న నిర్వహించనున్నారు. పోలీస్ కానిస్టేబుల్, వార్డర్ల అప్లికేషన్లు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 12 నుంచి డిసెంబర్ 7 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులకు రాత పరీక్షను 2019 జనవరి 6న నిర్వహించనున్నారు. పరీక్షకు అర్హత కల్గిన అభ్యర్థులు పోలీస్ నియామక వైబ్‌సైట్‌లో చూడవచ్చని ఉన్నతాధికారులు తెలిపారు.

తిత్లీ బాధితులకు సహాయం

సీఎం చంద్రబాబు నాయుడుకు చెక్కు అందజేత

రాజధాని వార్తలు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా తిత్లీ తుఫాన్ కారణంగా అతలాకుతలం అయి అక్కడి ప్రజలు ఆకలి దప్పికలతో అల్లాడిపోతున్న తరుణంలో వారిని ఆదుకొనుటకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలోని ఎస్‌హెచ్‌జి సభ్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా ఒక్కొక్కరు ఒక రూపాయి చొప్పున మొత్తం రూ.18 లక్షలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలోని ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని మొత్తం రూ.2 లక్షల చెక్కును గౌరవ ముఖ్యమంత్రికి అందించారు. ఆదే విధంగా ఒక్కొక్క సంఘ మహిళలకు రూ.10,000/- పసుపు కుంకుమగా ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి మెప్మా మహిళలు ధన్యవాదాలు తెలియజేసారు. శ్రీకాకుళం ప్రజల కష్టానికి కదిలి వచ్చి పెద్దమనసుతో ముందుకొచ్చిన మెప్మా మిషన్ డైరెక్టర్ చిన్న తాతయ్యను, మెప్మా సిబ్బందిని మెప్మా సఘ మహిళ లను ముఖ్యమంత్రి అభినందించారు. మీరు ఇతరులలో స్ఫూర్తి నింపేలా పనిచేస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా పనిచేయాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రివర్యులు శ్రీ పి.నారాయణ, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కరికాల వలవన్ ఐఎఎస్, మున్సిపల్ డైరెక్టర్ శ్రీ కన్నబాబు ఐఎఎస్, మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీ పి.చిన్న తాతయ్య, మెప్మా సిబ్బంది, మెప్మా మహిళా సమాఖ్యలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకున్న అధికారులు

రాజధాని వార్తలు, గుంటూరు : కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ చంద్ర పునేత, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఆర్.పి.సి సోడియా తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలోని తమ చాంబర్‌లో ఓటరు నమోదుకు సంబంధించిన ఫారం -18 ను పూర్తి చేసి జిల్లా రెవిన్యూ అధికారిణి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీలతకు అందచేశారు. ఓటు నమోదు కార్యక్రమం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఎ.ఎండి. ఇంతియాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు సీనియర్ల బై..

వైస్సార్ జిల్లా : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి సి. రామచంద్రయ్య ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వట్టి వసంతకుమార్ గురువారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ జనసేనలో చేరగా శనివారం సీ రామచంద్రయ్య ఆదేబాటలో పయనించారు. చంద్రబాబుతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడానికి నిరసనగా రాజీనామా చేస్తున్నానని రామచంద్రయ్య ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడూ.. చంద్రబాబుకు ఒక సిద్ధాంతం అనేది లేదని, ఆయన ఎవరితోనైనా కలుస్తారని విమర్శించారు. చంద్రబాబు అవకాశ రాజకీయాలను తాము సమర్థించాల్సిన అవసరం ఏంటని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తానన్న చంద్రబాబుతో పొత్తుపెట్టుకోవడం దారుణమన్నారు. చంద్రబాబుతో పొత్తు నైతికంగా టీడీపీకి ఊతమివ్వడం తప్పా కాంగ్రెస్‌కు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఢిల్లీకి వచ్చి శాలువాలు కప్పి లడ్డూలు ఇస్తే చంద్రబాబుకు లొంగుతారా అని రాహుల్‌ను ప్రశ్నించారు. 23 మంది ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనుగోలు చేసిన చంద్రబాబు.. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు అవినీతికి అంతులేకుండా పోయిందని విమర్శించారు. జన్మభూమి కమిటీలతో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బదీశారన్నారు. ఓటుకు కోట్లు కేసులో ఆధారాలతో అడ్డంగా దొరికిన చంద్రబాబుతో కాంగ్రెస్ ఎలా పొత్తు పెట్టుకుందని విమర్శించారు. చంద్రబాబు పాపాలను భూజాన వేసుకోవాల్సిన ఖర్మ తనకు లేదన్నారు. మరోసారి అవినీతి పార్టీని అధికారంలోకి తీసుకురావాడానికి చేస్తున్న ప్రయత్నానికి నిరసనగా రాజీనామా చేస్తున్నానని రామచంద్రయ్య పేర్కొన్నారు.

లక్ష కోట్లకు జీఎస్టీ వసూళ్లు

న్యూఢిల్లీ : పండుగ సీజన్ నేపథ్యంలో క్రితం సెప్టెంబర్‌లో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు 6.64 శాతం పెరిగి రూ. 1.03లక్ష కోట్లకు చేరాయి. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ట్వీట్ చేశారు. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో ఈ వసూళ్లు రూ. 94,442 కోట్లుగా నమోదయ్యాయి. అక్టోబర్‌లో సీజీఎస్టీ కింద రూ.16,464 కోట్లు రాగా, రాష్ట్రాల జీఎస్టీలో రూ. 22,826 కోట్లు. దిగుమతుల సుంకం రూ.26,908 కలుపుకుంటే ఉమ్మడి ఐజీఎస్టీలో రూ.53,419 కోట్ల రాబడి నమోదయ్యింది. సెస్ రూపంలో రూ. 8,000 కోట్లు వసూళ్లయ్యాయి. ద్రవ్య లోటు లక్ష్యాన్ని చేరుకోవడంలో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్న కేంద్రానికి ఈ వసూళ్లు కొంత ఉపశమనం కల్పించనున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఫోటోగ్రాఫర్ ఎం.శేఖర్ అనారోగ్యంతో మృతి

రాజధాని వార్తలు, మంగళగిరి : ప్రముఖ కళాకారులు, సీనియర్ టీడీపీ నేత ఎం.శేఖర్ కన్నుమూత.. మంగళగిరికి చెందిన కళాకారుడు ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఎం.శేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన నాటి నుంచి టీడీపీ ఫౌండర్ మెంబర్‌గా ఉన్నారు. ఎనో నాటకాలు రచించి దర్శకత్వం వహించారు. నటుడు గా కూడా రాణించారు.

ఆక్రమణల చెరలో మంగళగిరి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే ఆర్కే కి పేరు వస్తుందన్న ఆలోచన ఏమైనా పాలకులకు ఉందేమో అన్న డౌట్ ఇక్కడి ప్రజలకు ఉంది.ఏది ఏమైనా అనాదిగా రాజకీయ కక్షలకు బలైపోతున్న పట్టణంగా మంగళగిరి ఉంది. గుంటూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ కు 9 వేల ఓట్ల మెజారిటీ లభించింది. కానీ ఏం లాభం. ఆయన కూడా ఇక్కడకు చుట్టం చూపుగానే వస్తుంటారు. పలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మినహా మొత్తం సమాజానికి పనికివచ్చే పనులు గాని ఆలోచనలు గాని కనపడవు. మంగళగిరి నుండి బైపాస్ రోడ్డు వెళ్లేందుకు వెళ్లేందుకు సరైన లింక్ రోడ్డు ఇక్కడ లేదు. అంతా ట్రాఫిక్ గజిబిజి ఆక్రమణల అడ్డాలతో కిందా మీదా పడుతూ మనం బైపాస్ చేరాల్సిందే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో సమస్యలు మంగళగిరిలో కనబడుతుంటాయి. ఎప్పటికీ ట్రాఫిక్, ఆక్రమణల కష్టాలనుండి ఇక్కడి ప్రజలకు విముక్తి లభిస్తుందన్న ప్రశ్న జవాబులేని ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

హిజాబ్ అడ్డుకాదు!

సంప్రదాయక, మధ్యతరగతి,ఎగువ మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లలు ఆటపాటల్లో ముందుండాలని కోరుకుంటున్నా.. ఆటల్లో వారు వేసుకునే కురుచ దుస్తులకారణంగా ఆటలకు పంపడానికి ముందుకు రావడం లేదు. దీనిని అతిక్రమించేందుకు ఫుల్ ప్యాంటు, హిజాబ్‌తో శిక్షణనిస్తున్నారు ఫుట్‌బాల్ కోచ్ తమీమ్..

ఆమె

చెన్నైలో ముస్లిం మహిళా అసోసియేషన్ స్కూల్‌లో పార్వర్డ్ ఆడే పద్నాగేళ్ల ఆబిదా ఫుట్‌బాల్ క్రీడాకారిణి ఆమె గడిచిన మూడేళ్లలో 25 మ్యాచ్‌లు ఆడింది. జట్టులో విశ్వరూపం చూపే ఆమెను మొదట ఫుట్‌బాల్‌ను ఆడటానికి ఆమె కుటుంబం అసలు ఒప్పుకోలేదు. అయితే మహిళా కోచ్‌గా ఉన్న 35 ఏళ్ల తమీమ్ ఆమె కుటుంబ సభ్యులతో చర్చించి వారిని ఒప్పించింది. అలాంటి సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిలకే ఫుట్‌బాల్ నేర్చించాలని తమీమ్ నిర్ణయించుకుంది. ఒక ముస్లిం మహిళా ఫుట్‌బాల్ కోచ్‌గా రాణించడం అంత సులువేం కాదు. చెన్నైకి చెందిన తమీమున్నీసా జబ్బార్ ఎంతోమంది అమ్మాయిలకు ఫుట్‌బాల్ శిక్షణని ఇస్తుంది. ఆమెను అందరూ ప్రేమగా తమీమ్ అని పీలుస్తారు.

తమీమ్ ముస్లిం మహిళా అసోసియేషన్ స్కూల్ పీటీ టీచర్ ఆమె కేవలం శిక్షణనిప్పించడం మాత్రమే కాకుండా అమ్మాయిలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటుంది. మైదానంలో ఫుట్‌బాల్ ఆడేవారు సహజంగా షార్ట్స్ వేసుకుని ఉంటారు కానీ, ఇక్కడ హిజబ్ ధరించి, ఫుల్ ఫాంట్ వేసుకుని ఆడే యువతులే తారసపడతారు. ఈ డ్రెస్‌లో ఫుట్‌బాల్ ఆడడం వల్ల ఆట మీద ఎలాంటి ప్రభావం ఉండదంటారామె. ప్రాక్టీసు తర్వాత చీకటి పడకముందే అందరినీ సురక్షితంగా వారి ఇళ్లకు చేరుస్తారు. చాలా కుటుంబాల్లో అమ్మాయిలకు స్పోర్ట్స్ నేర్చించడానికి ఇష్టపడరు. కారణం వారి కురుచ దుస్తులే. అయితే అలాంటి ఇబ్బందిలేకుండా సంప్రదాయ దుస్తులతోనే ఇంకా చెప్పాలంటే ముఖం చుట్టూ ఉండే హిజబ్‌తోనే శిక్షణ నివ్వడం ముస్లింకుటుంబాలకు ఊరట నిస్తోంది. అబిదా కుటుంబానికి నచ్చజెప్పేందుకు తమీమాకు చాలా సమయం పట్టింది. చివరికి ఆబిదా చాలా మంచి క్రీడాకారిణి, భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు అందుకుంటుందని కుటుంబాన్ని ఒప్పించగలిగింది. నేను ఇలాంటి పరిస్థితిని అర్థం చేసుకోగలను ఎందుకంటే నేను ఈ సమస్యలను దాటుకుని వచ్చినదాన్నె నేను ఫుట్‌బాల్‌నే నా కెరీర్‌గా మలుచుకోవాలని అనుకున్నాను ఆ సమయంలో నా పోరాటం రెండు దశలుగా జరిగింది. ఒక పాఠశాలలో, రెండోది మా కుటుంబాన్ని ఒప్పించడంలో అని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమీమ్

ఫుట్‌బాల్‌తో పరిచయం!

తమీమ్ 1990లో చెన్నైలో చెంగల్‌పేట్‌లో చదివేది అప్పుడే ఆమెకు ఫుట్‌బాల్‌తో పరిచయం మొదలయ్యింది. కేవలం రెండు సంవత్సరాల్లోనే ఆమె స్టేట్ లెవల్ మ్యాచ్‌లను ఆడింది. నా కోచ్ నా కుటుంబానికి అర్థమయ్యేలా చెప్పకపోతే నేను పదోతరగతి పాసైన తర్వాత ఇంట్లోనే కూర్చునేదాన్ని 18 సంవత్సరాలు నిండిన తర్వాత నాకు పెళ్లి కూడా చేసేవారు అని చెబుతుంది తమీమ్ అప్పట్లో ఆమె స్టేట్‌లెవల్స్‌లో మ్యాచ్‌లు చాలానే ఆడింది. 1999లో ఊటీలో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడింది. 1999లో ఊటీలో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యేక ప్రతిభ కనబరిచినందుకు స్థానిక వార్తాపత్రికలు ఆమెను 'లేడి బయిచుంగ్ బూటియ' అంటూ శ్లాఘించాయి. పత్రికల్లో తన కూతురి పేరును చూసిన తమీమ్ తండ్రి కన్నీరు పర్యంతమయ్యారు. తర్వాత ఆమెను కోచ్ స్థాయికి ఎదిగేందుకు తనవంతుగా కృషి చేశారని ఆమె చెప్పుకొచ్చారు.

'మా దృష్టిలో తమీమ్ మేడం కేవలం మెంటర్ మాత్రమే కాదు ఆమె మా స్నేహితురాలు కూడా మమ్మల్ని చాలా బాగా అర్థం చేసుకుంటుంది అంటున్నా శిక్షణ పొందుతున్న క్రీడాకారిణులు. ఎమ్‌డబ్ల్యూ టీమ్ స్కూల్ స్థాయి నుంచి జోనల్, జిల్లా స్థాయి విభాగాల మ్యాచ్‌ల్లో వారంతా భాగస్వాములయ్యారు. ఈ టీమ్ గతేడాది కరాయికూడీలో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంది. తమీమ్ ఈ అమ్మాయిలను ఇంకా ఉన్నతస్థానాల్లో చూడాలనుకుంటుంది. దేశం కోసం కూడా ఈ అమ్మాయిలను ఆడాలనేది ఆమె కోరిక. బెస్ట్ ఆఫ్ లక్ తమీమ్ మేడం...

కాలమ్

తెలుసుకోవాలసిన నిజం

మనిషిని మనిషిగా చూడలేని మతం ప్రపంచంలో మరెక్కడా లేని... కులాన్ని సృష్టించి, మానవత్వాన్ని మంటగలిపిన హిందూ మతాన్ని ధ్వంసం చేయనిదే.. విముక్తి లేదని తమ జీవితాలను మన విముక్తి కొరకే ఫణంగా పెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే, పెరియార్, కాన్షీరాం లాంటి మహానుభావుల జయంతులు, వర్ధంతులు వదలి... మన జీవితాలను కుక్కలు, పందులు.. కంటే హీనంగా చేసిన ఆర్యుల దేవుళ్ళైన రాముడు, కృష్ణుడు, గణేష్ లాంటి వారిని దేవుళ్ళుగా పూజిస్తూ... ఉత్సవాల్లో విందు బోజనాలు, మత్తు పానీయాలలో మునిగి తేలుతున్న దళితులను ఏమనాలి..? క్రీ.పూ.3500సం॥ల పూర్వమే భారతదేశంలో వెల్లివిరిసిన సింధూ నాగరికతను ధ్వంసం చేసి, కుటిల నీతితో ఓడించి.. ఆక్రమించి పందుగలను చేసుకుంటున్న ఆర్యులతో పాటే ఈ దేశ మూలవాసులు, సింధూ నాగరికత వారసులయిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/ మైనార్టీలు తమ తాతలను, ముత్తాతలను చంపిన రోజులను తాము కూడా పండుగలను చేసుకుంటున్నారంటే ఎంతటి దౌర్భాగ్యం..ఎంతటి భావ దారిద్ర్యం.

– కంచ ఐలయ్య

రామలింగరాజు, మరో ముగ్గురిపై 14ఏళ్లపాటు నిషేధం : సెబి

న్యూఢిల్లీ : పదేళ్ల కిందటి సత్యం కంప్యూటర్స్ కుంభకోణంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబి) సంచలన ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధంగా ఆర్జించిన రూ.813కోట్లను తిరిగి చెల్లించాలంటూ 'సత్యం' కంపెనీ వ్యవస్థాపకుడు రామలింగరాజు తోపాటు ఆయన సోదరులు రామరాజు, సూర్యనారాయణరాజు, ఎస్ఆర్ఎస్ఆర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లను సెబి ఆదేశించింది.అంతేగాక, 14ఏళ్లపాటు సెక్యూరిటీస్ మార్కెట్ కార్యకలాపాల్లో పాలుపంచుకోకుండా వీరిపై నిషేధం విధించింది. అయితే, ఈ 14ఏళ్ల నిషేధ కాలంలో ఇప్పటికే పూర్తయిన కాలం కూడా కలిసి ఉంటుంది. సెక్యూరిటీస్ అపీలేట్ ట్రిబ్యూనల్ సూచనల ప్రకారం సెబి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కాగా, గతంలో ఆదేశించిన రూ.1,258.88 కోట్ల మొత్తాన్ని తాజాగా రూ.813.40కోట్లకు తగ్గించింది. ఇందులో ఎస్ఆర్ఎస్ఆర్ హోల్డింగ్స్ రూ.675కోట్లు, రామలింగ రాజు దాదాపు రూ.27కోట్లు, సూర్యనారాయణ రాజు రూ.82కోట్లు, రామరాజు సుమార రూ.30కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. సత్యం కుంభకోణం వెలుగులోకి వచ్చిన 2009, జనవరి 7 నుంచి 12శాతం వార్షిక వడ్డీరేటుతో 45రోజుల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలి.

16 నుంచి అమరావతి గ్రాండ్ ప్రిక్స్

- సూర్యలంకలో డిసెంబరు 8 నుంచి బీచ్ ఒలింపియాడ్
- జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లు

రాజధాని ప్రతినిధి, అమరావతి : నవ్యాంధ్ర జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లతో మార్మోగనుంది. ప్రణాళికబద్ధంగా రాజధాని అమరావతి మొదలుకొని తిరుపతి, కర్నూలు, కాకినాడ ఇలా అనేకచోట్ల వివిధ కార్యక్రమాలతో ప్రజలకు వినోదాన్ని పంచనుంది. నవంబరు, డిసెంబరు మాసాల్లో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించే ఈ కార్యక్రమాలతో రాష్ట్రంలో సందడి నెలకొనబోతోంది. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో కలిసి ఏపీ పర్యాటకశాఖ పలు ఈవెంట్లు నిర్వహిస్తోంది. నవంబరు 1 నుంచి 4 వ తేదీ వరకు తిరుపతిలో ఏపీ క్రాఫ్ట్ మేళాను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇక 9-10తేదీల్లో విజయవాడలో 'సోషల్ మీడియా సమ్మిట్- అవార్డులు', మెరైన్ టూరిజాన్ని ప్రోత్సహించేలా 16-18తేదీల్లో పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదిలో 'ఫార్ములా1 హెచ్2 ఓ అమరావతి గ్రాండ్ ప్రిక్స్' పేరిట ఐదవ రౌండ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను పర్యాటకశాఖ నిర్వహిస్తోంది. 10-18 తేదీల్లో 'రైడ్ ఏపీ' పేరిట రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు, 17-18 తేదీల్లో విజయవాడలో 'అమరావతి గ్లోబల్ మ్యూజిక్, డ్యాన్స్ ఫెస్టివల్, 29-30వ తేదీల్లో కర్నూలులో 'మైథలాజికల్ డ్రామా ఫెస్టివల్ జరగనున్నాయి. ఈనెల 29 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు విజయవాడలో 'అమరావతి రెగట్టా', సూర్యలంక బీచ్‌లో డిసెంబరు 8-9 తేదీల్లో 'బీచ్ ఒలింపియాడ్', 14-16తేదీల్లో ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానదిలో 'అమరావతి అడ్వెంచర్ స్పోర్ట్స్', కాకినాడలో డిసెంబరు 22 నుంచి 23 వరకూ 'ఎన్టీఆర్ బీచ్ ఫెస్టివల్' నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విజయవాడలో ఈనెల 16 నుంచి ప్రారంభమయ్యే అమరావతి గ్రాండ్ ప్రిక్స్ దేశానికే తలమానికం కాగలదని ఏపీ టూరిజం అథారిటీ సీఈఓ హిమాన్షుశుక్లా ఆకాంక్షించారు. అమరావతిలో తొలిసారిగా ఈ రేస్‌ను నిర్వహిస్తుండటంతో ప్రపంచదేశాలన్నీ రాష్ట్రంవైపు చూస్తున్నాయన్నారు. స్పీడ్ బోట్ రేస్‌లో పోర్చుగల్, ఇటలీ, యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్‌తోపాటు అమరావతి టీమ్ పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రాండ్ ప్రిక్స్ ద్వారా పర్యాటక పరంగా రాష్ట్రం మరింత పురోభివృద్ధిని సాధించగలదని ఆకాంక్షించారు.

దేశ భవిష్యత్ కోసం కలిసి పనిచేస్తాం

ఢిల్లీ : దేశ భవిష్యత్ కోసం కలసి పనిచేయాలని నిర్ణయించామని, గతాన్ని వదిలేసి భవిష్యత్ కోసం కృషి చేస్తామని రాహుల్ గాంధీతో సమావేశం అనంతరం ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాఫెల్ వ్యవహారంలో అవినీతి జరిగిందనడంలో సందేహం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ...దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలనే రాహుల్ గాంధీతో కలిశానని, బీజేపీ వ్యతిరేక పక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొస్తామన్నారు. దేశంలోని వ్యవస్థలన్నింటినీ ఎన్‌డీఏ ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. ఈనేపథ్యంలో బీజేపీ యేతర పార్టీలన్నీ ఒక సమావేశాన్ని పెట్టుకుని భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు.

రాయపూడి ఎంపీటీసీ పెంటూ సాహెబ్ మృతి

రాజధాని వార్తలు, రాయపూడి : రాయపూడి ఎంపీటీసీ షేక్ పెంటూ సాహెబ్ (57) అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎంపీ మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, తాడికొండ నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కత్తెర క్రిష్టియానా, మండల వైసీపీ అధ్యక్షుడు బత్తుల కిషోర్, వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు, అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్స్ చైర్మన్ హుస్సేన్ ఖాన్ పెంటూ సాహెబ్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. గతంలో కాంగ్రెస్ తరపున మండలపరిషత్ కో-ఆప్షన్ సభ్యుడిగా పనిచేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే పెంటూ సాహెబ్ లేకపోవటం బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు.

రాజధాని క్లాసిఫైడ్స్

నివాస ప్లాట్లు

రాయపూడి
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్
ఫోన్ 9502424704, 08645 244992
సబ్- రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్ళూరు

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

షాప్స్

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
విజయలక్ష్మి జనరల్ స్టోర్స్
మీకు కావలసిన నాణ్యమైన నిత్యావసర వస్తువులు
ఫోన్ : 94414 11432

హస్పటల్స్

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ
ఫోన్ :0863 2343000

వాణిజ్య ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఐనవోలు
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 7680994755

రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ

రాజధాని ప్రతినిధి, గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్ మాట్లాడుతూ "ముస్లింలు రాజకీయ అనాధలుగా మారి పోయారని, చట్టసభలలో ముస్లింల ప్రాతినిధ్యము తగ్గిపోతున్నదని, రాజ్యా ధికారాన్ని పొందే దిశగా ముస్లింలు బహుజనుల తో కలిసి పనిచేయాలని, ముస్లింలలో అక్షరాస్యత శాతాన్ని పెంచాలని, రానున్న ఎన్నికలలో అన్ని శాసనసభ, పార్లమెంటు స్థానాలకు ముస్లిం లీగ్ పోటీ చేస్తుందని" అన్నారు. ఈ సమావేశములో "ప్రతి ముస్లిం కుటుం బానికి మూడు ఎకరాలు భూమి, నివాస స్థలం 200 చదరపు గజములు ఇవ్వాలని, మూడులక్షలు పూచీకత్తు లేని రుణము ఇవ్వాలని, వక్ఫ్ ట్రిబ్యునల్, మదర్సా బోర్డు ఏర్పాటు చేయాలని,125 ఎకరాలు ముస్లిం సంస్థల ఏర్పాటుకు రాజధాని అమరావతి లో కేటాయించాలని, కేజీ టు పీజీ ఉచిత విద్య, ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్ళే వారికి మూడు లక్షలు ఆర్థిక సాయము, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడము రైతుకు పూర్తి రుణమాఫీ, వ్యవసాయ వ్యవసా యాధారిత పరిశ్రమల ఏర్పాటు, రైతు తమ పంటలను నేరుగా మార్కెట్లో అమ్ముకునే సదుపాయము కల్పించాలని ఏకగ్రీవముగా తీర్మాని ంచారు. ఈ సమావేశములో ముస్లిం లీగ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడుగా బషీర్ అహమ్మద్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

తెలుగు తమ్ముళ్ల రోషం, పౌరుషం ఏమైంది?

రాజధాని వార్తలు హైదరాబాద్ : కాంగ్రెస్ వ్యతిరేకతలో నుంచి పుట్టిన తెలుగుదేశం పార్టీని, తిరిగి అదే పార్టీతో సీఎం చంద్రబాబు నాయుడు చేతులు కలపడంపై వైఎస్సార్‌సీపీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు. తెలుగు తమ్ముళ్ల రోషం, పౌరుషం ఏమైందని, మీ ఆరాధ్యదైవం ఎన్టీఆర్ ఆత్మ ఘోష వినపడలేదా అని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. నాడు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు నేడు ఆయన ఆత్మక్షోభకు గురిచేస్తే తిరగబడ రా అని ప్రశ్నించారు.

హైకోర్టు ఉద్యోగుల విభజన

హైదరాబాద్ : ఉమ్మడి హైకోర్టులో పనిచేస్తున్న ఉద్యోగుల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను హైకోర్టు జారీచేసింది. విభజనపై మార్గదర్శకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లేదా తెలంగాణ హైకోర్టులో పనిచేసే విషయంలో ఆప్షన్‌ను తెలియజేసేందుకు దరఖాస్తులను ఉద్యో గులకు అందజేశారు. పూర్తిచేసిన దరఖాస్తులను హైకోర్టు ఉద్యోగులందరూ ఈ నెల 15లోగా సీల్డ్ కవర్‌లో అందజేయాలని హైకోర్టు వర్గాలు స్పష్టంచేశాయి. ఒకవేళ ఐచ్ఛిక దరఖాస్తులు అందజేయకుంటే సర్వీస్ రికార్డుల వివరాలు లేదా ప్రధాన న్యాయమూర్తి విచక్షణాధికారం ప్రకారం కేటాయించే అవకాశం ఉంటుందని తెలిపినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాలకు ఉద్యోగుల కేటాయింపుపై ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీబీఎన్. రాధాకృష్ణన్ నేతృత్వంలో న్యాయమూర్తులందరూ సమావేశమై ఈ మార్గదర్శకాలు రూపొందించారు. అటు ఆప్షన్ దరఖాస్తుల ప్రకారం.. ఆఫీస్ సబార్డినేట్లు, రికార్డు అసిస్టెంట్లు, బైండర్లు, జమేదార్లు, దఫేదార్లు, బుక్ బేరర్లు, లిఫ్ట్ ఆపరేటర్లు, డ్రైవర్లు, మిషన్ ఆపరేటర్లు తదితరులను కేటాయించనున్నారు. భార్య భర్తలిద్దరూ హైకోర్టు ఉద్యోగులైతే ఇరువురూ ఎంచుకున్న హైకోర్టుకు వారిని కేటాయించనున్నారు. ఒకవేళ హైకోర్టులో పనిచేసే ఉద్యోగి జీవిత భాగస్వామి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఆయితే జీవిత భాగస్వామి పనిచేస్తున్న రాష్ట్రంలోనే హైకోర్టుకు ఉద్యోగిని కేటాయిస్తారు. వితంతు ఉద్యోగిని ఏ రాష్ట్రాన్ని ఎంచుకుంటే అదే రాష్ట్రానికి కేటాయిస్తారు. అంగవైకల్యం ఉన్న ఉద్యోగులను వారు ఎంచుకున్న రాష్ట్రానికే కేటాయిస్తారు. అంగవైకల్యం 60 శాతం కంటే అధికంగా ఉండాలనే నిబంధన విధించారు. పదవీ విరమణకు రెండేళ్ల గడువు మాత్రమే ఉన్న ఉద్యోగులను, వారు ఎంచుకున్న రాష్ట్రానికే పంపిస్తారు. ఏదైనా హైకోర్టులో ఖాళీలకంటే ఎక్కువగా ఉద్యోగులు ఆప్షన్‌ను ఎంచుకున్నప్పుడు లేదా సంబంధిత రాష్ట్రానికి చెందిన వారు అధికంగా ఉన్నప్పుడు దిగువ కోర్టుల్లో నియామకం లేదా ప్రధాన న్యాయమూర్తి విచక్షణాధికారం మేరకు ఏదైనా హైకోర్టుకు కేటాయించే అవకాశం ఉంది.

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌లో గందరగోళం

రాజధాని వార్తలు, విజయవాడ : విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. కౌన్సిల్ హాల్‌లో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటం ఉండటంపై విపక్షనేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మేయర్ అనుమతితో అధికారులు అంబేద్కర్ చిత్ర పటం పక్కనే చంద్రబాబు చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఒక ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తూ, ప్రజల కోసం రచ్చబండ కార్యక్రమానికి వెళుతూ హెలీకాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన వైఎస్సార్ చిత్రపటాన్ని కూడా కౌన్సిల్ హాల్‌లో ఉంచాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అటువంటి నాయకున్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది అంటూ కౌన్సిల్‌లో తమ అభిప్రాయం వ్యక్తం చేయడానికి ప్రయత్నించారు. దీంతో మేయర్‌తోపాటూ టీడీపీకి చెందిన కార్పొరేటర్లు ఒక్కసారిగా భగ్గుమన్నారు. కేవలం చంద్రబాబు చిత్రపటానికి మాత్రమే కౌన్సిల్ హాల్‌లో స్థానం కల్పిస్తాం తప్ప వైఎస్సార్ చిత్రపటాన్ని కౌన్సిల్ హాల్‌లో పెట్టడానికి అంగీకరించమంటూ తేల్చిచెప్పారు.

దీంతో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార విపక్ష కార్పొరేటర్ల మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. మేయర్ తనకున్న అధికారాన్ని ఉపయోగించి ముగ్గురు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లను సస్పెండ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. మేయర్ ఏకపక్ష విధానాలతో, టీడీపీ అధికారాన్ని ఉపయోగించి తమపై దౌర్జన్యానికి పాల్పడుతుందంటూ కౌన్సిల్ హాల్‌లో తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్‌లందరూ కౌన్సిల్ హాల్ బయట తమ నిరసన తెలిపారు.

పెద్ద నోట్ల రద్దు చేదు జ్ఞాపకం..

(ఈనెల 8కి నోట్లరద్దుకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా)




బ్యాంక్ ముందు డబ్బుల కోసం క్యూలైన్ (ఫైల్)

దేశ ఆర్థిక, సామాజిక, భౌగోళిక పరిస్థితులపై సరైన అధ్యయనం, అవగాహన ఉంటేనే దేశపాలకులు అభివృద్ధికి బాటలు వేయగలుగుతారు. అబద్దాలు, ఆర్భాటాలు, అవగాహనా రాహిత్యంతో పాలనా బాధ్యతలు చేపడితే దేశప్రజలు నరకయాతనలు పడతారు. అందుకు ఉదాహరణ.. దేశ ఆర్థికరంగంపై ఏమాత్రం పట్టులేని, కనీస రాజకీయఅనుభవం, ముందు చూపులేని ప్రధాని మోడీ అర్ధాంతరంగా, ఏకపక్షంగా 2016 నవంబరు 8న అర్ధరాత్రి ప్రకటించిన ఈ పెద్దనోట్ల రద్దు దేశ ప్రజలకు ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. అప్పటి ఆర్థిక వెతల నుంచి దేశం ఇంకా పూర్తిగా కోలుకోలేదు..

పెళ్లిళ్లు ఆగిపోయి, ఆత్మీయులు చనిపోతే వెళ్లటానికి లేక ప్రజలు వగచారు. బ్యాంకుల ముందు కొండవీటి చాంతాడులంత క్యూలు కట్టిన ముసలి,ముతక, గర్భిణిలు నరకం చవిచూశారు. నిద్రాహారాలు మాని బ్యాంకు సిబ్బంది రోజుల తరబడి పనిని కొనసాగించడంతో మానసిక ఒత్తిడికి గురై అనేకమంది బ్యాంకు సిబ్బంది తనువు చాలించారు. బారులు తీరిన క్యూలతో అలసి, సొలసి, అవేదనకు గురై సుమారు 150 మంది మృతి చెందారు. ఇన్ని అనర్థాలకు కారణం మోడీ అవివేక నిర్ణయం.. విదేశాల నుంచి నల్లధనం వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరి బ్యాంకులో రూ. 15 లక్షలు వేస్తానని ఎన్నికల ప్రచారంలో ఊరించి అధికారం చేపట్టిన మోడీ రెండేళ్లలో నల్లధనాన్ని వెలికి తీయడం కోసం నోట్ల రద్దు చేస్తున్నానని సామాన్య ప్రజలపై కొరడా ఝుళిపించడం వెనుక ఆయన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాలు దాగున్నాయని తెలియడానికి ప్రజలకు ఎక్కువ సమయం పట్టలేదు. ఆయన తీసుకున్న అర్థాంతర అవివేక నిర్ణయంతో ఎన్నో ఏళ్లతర్వాత పంటలు చేతికంది తమ జీవితాలు గాటిలో పడుతాయనుకున్న రైతన్నకు పంట కొనేవారే లేకుండా పోయారు.



చిన్నాచితక పరిశ్రమలన్నీ మూతపడ్డాయి. లక్షలాదిమంది తమ ఉద్యోగాలు కోల్పోయారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మబలికి చివరికి మోడీ ప్రభుత్వం ప్రజలకు చేసిన ఘనకార్యం ఇది. ఇది జరిగిన రెండేళ్ల తర్వాత 98శాతం నోట్లన్నీ వెనక్కి వచ్చాయని ప్రభుత్వం తెలిపింది. అంటే నల్లధనం ఒక్కరూపాయి కూడా బయటకు రాలేదు కాని, సామాన్యులను మాత్రం హింసకు గురి చేశారు.

వాస్తవానికి ఇన్నేళ్ల ప్రభుత్వాలు ఇటుక..ఇటుక చేర్చి దేశాన్ని ఒక సమగ్ర రూపం ఇవ్వడానికి అహరహం కృషి చేస్తే బీజేపీ ఆధ్వర్యంలోని మోడీ ప్రభుత్వం వాటిని ఒక్క వేటు (నిర్ణయం)తో ధ్వంసం చేసింది. ఇన్నేళ్ల ప్రభుత్వాలు స్కాంలు, కుంభకోణాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని చెప్పబోం, కాని స్వాతంత్ర్యం వచ్చాక ఈ 72 ఏళ్లలో ప్రభుత్వం ఇంత నిర్లజ్జగా దేశాన్ని నాశనం చేసిందన్న వాస్తవాన్ని మాత్రం కాదనలేని సత్యం. కార్పొరేట్లు, ప్రజాప్రతినిధులు, బీజేపీ పార్టీ తమ అవినీతి, అక్రమ సంపాదనను తెల్లడబ్బుగా మార్చుకోవడానికి మాత్రం బాహాటంగా బాటలు పరిచిందని భారతీయులు అర్థం చేసుకున్నారు.

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వానిది ఇప్పటికీ అదే తీరు.. నిత్యావసర వస్తువులు ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు గొంతు చించుకున్న బీజేపీ, నోట్లరద్దుతో నానా అగచాట్లు పడుతున్న ప్రజలపై జీఎస్టీ పేరుతో వస్తువులు రేట్లను అమాంతంగా పెంచింది. పిడికెడు మెతుకులు దొరక్క రోజుకు 3,500 మంది పిల్లలు చనిపోతున్న ఈ దేశంలో యూనిటీ ఆఫ్ స్టాచ్యూ పేరుతో రెండు రోజుల క్రితం సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రపంచంలోని అతిపెద్ద విగ్రహాన్ని ప్రారంభించింది. ఇందుకు రూ. 3వేల కోట్లు ఖర్చుచేసింది. ఇంతేకాకుండా మరో నాలుగువేల కోట్లతో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని నెలకొల్పుతోంది. ఈ ప్రభుత్వానికి ప్రజల పట్ల బాధ్యత, వారి అభివృద్ధిపై దృష్టి లేదనడానికి ఇంకా ఏం నిదర్శనం కావాలి ?

– ఖాన్







అసామాన్య లౌకికవాది టిపూ

(ఈనెల 10న టిపూ జయంతి సందర్భంగా)

మంచిచేయలేనివారు తమ దుర్మార్గాల ద్వారా ముందుకెళతారు. చరిత్రను సృష్టించలేని వాళ్లు, దాన్ని వక్రీకరిస్తూ ముందుకు పోతారు. ప్రస్తుత బీజేపీ తీరు ఇందుకు మినహాయింపు కాదు.. దేశవిదేశాల్లో తనకంటూ ప్రత్యేకతను ఏర్పాటు చేసుకొని ప్రజల కోసం జీవించిన టిపూ సుల్తాన్‌పై అనవసర అభాండాలు వేసి, ప్రజలను తప్పదోవ పట్టిస్తూ ఆయనను హిందూ వ్యతిరేకిగా చిత్రీకరిస్తూ బీజేపీ ప్రజల్లో విభేదాలు సృష్టిస్తోంది. అందుకే నిజాలను మీ ముందుంచుతున్నాం...



టిపూ సుల్తాన్ ఆస్థానంలో చాలా మంది హిందువులకు కీలకబాధ్యతలు కట్టబెట్టారు. ఆయన హోం మంత్రి షమయ్యా అయ్యంగార్. ఢిల్లీ మొఘల్ ఆస్థానంలో మైసూర్ ప్రతినిధులు మూల్‌చంద్, దీవాన్ రాయ్. టిపూ రాజ్యంలో దివాన్ పూర్ణయ్య. ఆయనకు పూర్ణయ్యపై ఎంత నమ్మకమంటే, తాను మరణించే ముందు ఆయన తన కుమారుడి చేతిని పూర్ణయ్య చేతిలో పెట్టి మరణించాడు.

ఇప్పుడు కొత్తగా ప్రచారంలో ఉన్న సిద్ధాంతం ప్రకారం.. టిపూ మైసూర్‌లో 8 వేల హిందూ ఆలయాలను నేలమట్టం చేశాడు.మరి తన సొంత రాజప్రాసాదానికి దగ్గరలో ఉన్న రంగనాథ స్వామి ఆలయాన్ని మాత్రం ఆయన ఎలా మర్చిపోయాడు? ఒక్కసారి ఆలోచించండి.. టిపూ కోటలో పది రోజుల పాటు దసరా ఉత్సవాలను జరుపుకొనేవారు. ఆయన మరణించాక కూడా ఈ సంప్రదాయం కొనసాగుతోంది.రికార్డుల ప్రకారం, ఆయన ప్రభుత్వం ఏటా 158 ఆలయాలకు వితరణ ఇచ్చేది. భూమాన్యాలు కూడా ఇచ్చింది. 1791లో పేష్వా మాధవరావుకు చెందిన మరాఠా సైన్యం శృంగేరీ మఠాన్ని ముట్టడించడంతో.. శంకరాచార్య టిపూకు 30 ఉత్తరాలు రాశారు.మఠానికి కావాల్సిన ధనసహాయం చేసి, దానిని పునరుద్ధరించడానికి మనుషులను పంపాడు టిపూ..ఆ ఉత్తరాలు ఇప్పటికీ మైసూర్ ఆర్కియాలజీ విభాగం వద్ద భద్రంగా ఉన్నాయి.కోలార్‌లోని మూకాంబికా ఆలయంలో ఇప్పటికీ ఉదయం 7.30 గంటలకు టిపూ పేరుతో ప్రార్థనలు ప్రారంభిస్తారు. రెండు వందల ఏళ్లుగా అమ్మమ్మలు, నాన్నమ్మలు టిపూ గీతాలను పాడుతున్నారు. దీనిపై మతోన్మాదులు ఏం చెబుతారు ?

70వ దశకంలో కర్ణాటక ఆర్ఎస్ఎస్ శాఖ 'భారత్ భారతి' పేరిట కొన్ని పుస్తకాలను విడుదల చేసింది. దానిలో టిపూ సుల్తాన్ గురించి అనేక పుస్తకాలున్నాయి.. మొదటి బీజేపీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్ప 2012లో కర్ణాటక జనతా పార్టీ పేరిట కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ఆయన టిప్పు లాంటి తలపాగా ధరించి, అలాంటి ఖడ్గాన్నే చేతబూని.. లక్షలాది మంది హిందువులను హత్య చేశారని చెబుతున్న టిప్పు సుల్తాన్‌ను గౌరవించారు. కానీ 2014లో యడ్యూరప్ప తిరిగి బీజేపీలో చేరిన నాటి నుంచి టిప్పు పేరు వినడానికి కూడా ఇష్టపడ్డం లేదు.కేంద్ర మంత్రి అనంత్ కుమార్ హెగ్డే టిప్పు సుల్తాన్ జయంతిని నిర్వహించి, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పుండుపై కారం చల్లుతోందని ఆరోపించారు ఇదంతా ప్రజల మధ్య విద్వేశాలు సృష్టించేందుకే అని చెప్పనక్కర్లేదు.

ప్రెంచ్‌వారి కోరిక మేరకు టిపూ చర్చిని కట్టించగా, ధనాగారంలోని చాల సంపదను శృంగేరి, మేల్‌కోట, నంజుగళ్, శ్రీరంగపట్నాల పుణ్యక్షేత్రాల్లో హిందూ దేవుళ్ల విగ్రహాలను ప్రతిష్టించడానికి వెచ్చించాడు. దేవతల విగ్రహాలు ఇప్పటికీ హయంలో దాదాపు 40వేల ఆదాయవనరులు కల్పించారని నంజుగళ్‌లో ఆయన ప్రతిష్టించిన పూజలందుకుంటున్నాయి. ఆయన మంది బ్రాహ్మణులకు అగ్రహాలు, చరిత్రకారులు చెబుతున్నారు. టిపూ అరబ్బీ, పార్సీ, హిందీ, కన్నడ, ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మనీ భాషల్లో నిష్ణాతుడు. టిపూ మరణానంతరం ఆయన వ్యక్తిగత గ్రంథాలయంలోని 2000 పుస్తకాలను బ్రిటీషువారు ఇంగ్లాండులోని ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి యూనివర్సిటీలకు తరలించారు. వాటిలో అంతరిక్షం, న్యాయశాస్త్రం, గణిత శాస్త్రపుస్తకాలున్నాయి. కొన్ని పుస్తకాలు మాత్రం కలకత్తాలోని రాయల్ ఆసియాటిక్ సొసైటీ భద్రపరిచింది. 1799 మే 4న వీరమరణం పొందిన టిపూ వీరత్వం గురించి ఇంగ్లాండ్, ఫ్రాన్స్ ప్రజలు గొప్పగా చెప్పుకున్నారు. టిపూ మృతి నాటికి ఇంగ్లాండులో ఉన్న రాజారామ్మోహన్‌రాయ్ ఆయన మరణంపై ఎంతగానో కలత చెందారు. భరతమాత ఒక దేశభక్తుడిని కోల్పోయిందని వాపోయారు. ప్రపంచంలోనే అత్యున్నత అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా టిపూను మొదటి రాకెట్ మేన్‌గా గుర్తించి ఆయన పెయింటింగ్‌ను నెలకొల్పడం భారతీయులకు గర్వకారణం. ఈ దేశం మతోన్మాదులది కాదు.. లౌకికతత్వం కలిగిన భారతీయులది..

– బోస్



ఈ కారు ధర రూ. 23 కోట్లు..!

అదరగొట్టిన ఆస్టిన్ మార్టిన్ హైపర్‌కార్

రాజధాని వార్తలు, ఇంటర్నెట్‌డెస్క్ : విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ ఆస్టిన్ మార్టిన్ సరికొత్త వాల్కైర్ హైపర్‌కారు చిత్రాలను విడుదల చేసింది. భారతీయ కరెన్సీ ప్రకారం ఒక్కో కారు ధర దాదాపు రూ.23కోట్లు. ఈ రకమైన 150 కార్లను మాత్రమే ఆస్టిన్ మార్టిన్ ఉత్పత్తి చేయనుంది. ఆస్టిన్ మార్టిన్, రెడ్‌బుల్ రేసింగ్ కంపెనీలు సంయుక్తంగా ఈ కారును డిజైన్ చేశాయి. ఈ కారులోని అత్యధిక భాగం కార్బన్ ఫైబర్‌తో తయారు చేసినదే. ఏరోడైనమిక్ వెట్యూరి టన్నెల్స్ ఈ కారుకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. ఈ కారు మొత్తం బరువు కేవలం 1130 కిలోలు మాత్రమే. ఈ కారులో అత్యధిక శక్తిని విడుదల చేసే వీ12 పెట్రోల్, ఎలక్ట్రిక్ ఇంజిన్‌ను అమర్చారు. ఈ ఇంజిన్ అత్యధికంగా 1130 బీహెచ్‌పీ శక్తిని విడుల చేస్తుంది.

నాగార్జున వర్శిటీ రిజిస్ట్రార్ గా డాక్టర్ జి. రోశయ్య

రెక్టార్‌గా పదోన్నతి పొందిన మాజీ రిజిస్ట్రార్ ఆచార్య జాన్ పాల్

జి. రోశయ్య

జాన్ పాల్

రాజధాని వార్తలు, గుంటూరు : ఇటీవల జరిగిన పాలక మండలి సమావేశంలో నాగార్జున యూనివర్సిటీకి ఆచార్య జి. రోశయ్య రిజిస్ట్రార్‌గా, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య జాన్ పాల్ రెక్టార్‌గా నియమితులయ్యారు. ముందు నుండి అనుకున్నటుగానే సైన్స్ కళాశాల నుండి రోశయ్య ఎన్నికవుతారన్న ఊహాగానాలకు ఈ తెరలేపారు. అలాగే ప్రస్తుతం పనిచేస్తున్న రిజిస్ట్రార్ జాన్ పాల్ రెక్టార్‌గా పదోన్నతి పొందినారు. అలాగే జీతాలు పెంపుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఎంతో మంది ఉద్యోగులకు ఈ సారి నిరాశాజనకంగానే ముగిసింది. త్వరలో డిసెంబర్‌లో జరగాబోయే మీటింగ్‌లో పెంచనున్నట్లు సమాచారం.

సిక్కోలు వరద బాధితులకు అక్షరాలా పదకొండు కోట్ల 11 లక్షల 11 వేల 11 వందల 11 రూపాయలు అందించిన నీతూ అంబానీ

పూరి 'స్టైన్ గన్'!

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కుమారుడు ఆకాశ్ హీరోగా మొదట 'ఆంధ్రాపోరి' చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. కానీ తొలి సినిమా ఆశించిన ఫలితం ఇవ్వలేదు. ట్రైలర్ వెర్షన్ ఫెయిల్యూర్ తర్వాత ఇలా అయితే లాభం లేదని భావించిన పూరి జగన్నాథ్ స్వయంగా ఆకాశ్ ని డైరెక్ట్ చేశారు. గత జన్మ జ్ఞాపకాలు ఈ జన్మలో ప్రేమికుల్ని ఎలా కలిపాయి? అన్న ఆసక్తికర పాయింట్ తో 'మెహబూబా' చిత్రాన్ని తెరకెక్కించారు. ఆకాష్ సరసన నేహా శెట్టి కథానాయికగా పరిచయమైంది. ఈ సినిమాకి పూరితో కలిసి పెట్టుబడి పెట్టడమే కాకుండా.. మొత్తం కాస్టింగ్ – ప్రొడక్షన్ బాధ్యతల్ని ఛార్మి స్వయంగా దగ్గరుండి మరీ చూసుకున్నారు. సందీప్ చౌతా లాంటి స్పెషలిస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ ఈ చిత్రానికి పని చేశారు. హైదరాబాద్ లో ఒక ఇల్లు కూడా అమ్మేశాడని వార్తలొచ్చాయి. కొడుకుపై ప్రేమతో సర్వశక్తుల్ని ఒడ్డి ఎంతో చేశాడు. కానీ ఫలితం మాత్రం పూర్తి ప్రతికూలంగా రావడం ఎంతో నిరాశపరిచింది. అయినా ఇంకా పూరిలో – ఆకాశ్ లో పట్టుదల ఎంతమాత్రం తగ్గలేదని తెలుస్తోంది. మెహబూబా ఫెయిలైనా ఆ తర్వాత మరో సినిమాని పూరి తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నారు. స్టార్ హీరోలెవరూ తనకు అవకాశాలివ్వలేదు కాబట్టి – కొడుకు సినిమానే డైరెక్ట్ చేస్తాడని ఇదివరకూ ప్రచారమైంది. దీనిపై ఆరాతీస్తే.. ఈసారి మాత్రం పూరీ దర్శకుడు కానే కాదు. ఒక కొత్త కుర్రాడికి దర్శకుడిగా అవకాశం ఇస్తున్నారు. అతడు ఎవరు అన్నది ఇప్పటికైతే సస్పెన్స్. ఇప్పటికే 3 పాటల రికార్డింగ్ పూర్తయిందని తెలుస్తోంది. అంతేకాదు ఈ సినిమా కథ – స్క్రిప్టు విషయమై పూరి కేవ్ లో నిరంతరాయం రచయితల బృందం – పూరి అసిస్టెంట్స్ బృందం సీరియస్‌గా రీసెర్చ్ చేస్తూ, ఈసారి మాత్రం ఎలాంటి మిస్టేక్ జరగకుండా పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మెహబూబా సినిమా ఫ్లాపైనా హీరోగా ఆకాశ్ ఫెయిల్ కాలేదు.

మొదటి సినిమా హీరోలా కాదు.. డేర్ – గట్స్ ఉన్న హీరోలా నటించాడని క్రిటిక్స్ ప్రశంసించారు. సినిమా ఫ్లాపైనా ఆకాశ్ కి – విజువల్ రిచ్ ప్రొడక్షన్ విలువలకు పేరొచ్చింది. అందుకే పూరి ఇప్పుడు రెట్టించిన నమ్మకంతో తనయుడిని సానబడుతున్నాడని తెలిసింది. అయితే ఈ సినిమాకి నిర్మాత ఎవరు? కాస్టింగ్ ఎంతవరకూ వచ్చింది? ఇతరత్రా వివరాలు తెలియాల్సి ఉందింకా. ఈసారి పూరి ఎక్కుపెట్టిన స్టైన్ గన్ నుంచి బుల్లెట్ స్పీడ్ తో ఆకాశ్ దూసుకొస్తాడా? అన్నది చూడాలి.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com